# Official Spokesperson's response to media queries on China-Pakistan Joint Statement

November 03, 2022

# చైనా-పాకిస్థాన్ సంయుక్త ప్రకటనపై మీడియా ప్రశ్నలకు అధికారిక ప్రతినిధి స్పందన

నవంబర్ 03, 2022

**చైనా-పాకిస్థాన్ సంయుక్త ప్రకటనపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఇలా పేర్కొన్నారు:**

"చైనాలో పాకిస్థాన్ ప్రధాని ఇటీవలి పర్యటన అనంతరం విడుదల చేసిన "సంయుక్త ప్రకటన"లో భారత కేంద్ర పాలిత పాలిత ప్రాంతమైన జమ్ము, కశ్మీర్‌కు సంబంధించిన పలు అవాంఛనీయ ప్రస్తావనలు ఉన్నట్లు మేము గుర్తించాం. చైనా-పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ (సీపీఈసీ)గా చెప్పుకుంటున్న పలు ప్రాజెక్టులు, మూడో పక్ష దేశాలకు వాటిని విస్తరించడాన్ని కూడా అందులో ప్రస్తావించారు.

మేము ఎప్పటికప్పుడు ఇలాంటి ప్రకటనలను ఖండిస్తూనే ఉన్నాము. అలాగే ఈ విషయాల్లో మా స్పష్టమైన వైఖరి గురించి సంబంధిత వర్గాలన్నింటికీ స్పష్టమైన అవగాహన ఉంది. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ము, కశ్మీర్, కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ ఎల్లప్పుడు భారత్‌లో అంతర్భాగంగా, విడదీయలేని భాగాలుగా ఉన్నాయి. ఇకపైనా అలాగే కొనసాగుతాయి. దీనిపై మాట్లాడేందుకు ఏ ఇతర దేశానికీ ఎలాంటి హక్కు లేదు.

ఇక చైనా-పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ విషయానికి వస్తే, మా నిరసన మరియు మా ఆందోళనలను చైనా, పాకిస్థాన్‌కు ఎప్పటికప్పుడు తెలియజేస్తూనే ఉన్నాము. బలవంతంగా మరియు అక్రమంగా బాహ్య శక్తులు ఆక్రమించిన భారత సార్వభౌమ ప్రాంతంలోని ప్రాజెక్టులు కూడా సీపీఈసీ ఉన్నాయి. ఈ విషయంలో యధాతథ స్థితిని మార్చివేసే ప్రాజెక్టుల్లాంటి వాటిని వినియోగించే ఎటువంటి ప్రయత్నాలనైనా మేము నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తాము. ఇలాంటి కార్యకలాపాల్లో థర్డ్ పార్టీలను జొప్పించేందుకు చేసే ప్రయత్నాలన్నీ అక్రమం, చట్టవిరుద్ధం మరియు ఆమోదయోగ్యం కానివి. వాటి విషయంలో మేము అదే విధంగా వ్యవహరిస్తాము."

**న్యూఢిల్లీ**

**నవంబర్ 03, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.